# అవినీతి పై బహిరంగ చర్చకు సిద్ధమా - శేషారెడ్డి స్కూల్ కరస్పాండెంట్ బుగ్గన



**బేతంచెర్ల, జూన్13, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వంశస్తులు సామాజిక, విద్యాభివృద్ధి కోసం కోట్ల విలువైన ఆస్తులను దారాధాత్తం చేశారుకాని కబ్జాలకు పాల్పడలేదని బురదజల్లే కార్యక్రమాలను మనస్సులో పెట్టుకుని అవినీతి ఆరోపణలు చేస్తున్న డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి నీ అవినీతి, మా అవినీతి పై బహిరంగ చర్చకు సిద్ధమా అని శేషారెడ్డి హైస్కూల్ కరస్పాండెంట్ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డిలు సవాల్ విసిరారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదే పదే శేషారెడ్డి హైస్కూల్ విలువైన స్థలాన్ని కబ్జా చేసేందుకు ఆర్థిక మంత్రి చూస్తున్నారని ఆరోపించడం సరైందికాదన్నారు. బేతంచెర్లలో ఆధ్యాత్మిక, సామాజిక, విద్యాభివృద్ధికై కోట్ల విలువైన స్థలాలను కేటాయించడంతోపాటు వాటి భవనాలను నిర్మించిన ఘనత బుగ్గన వంశస్తులదని వారన్నారు. అలాంటి కుటుంబం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం తీసుకున్న పాలసీలో భాగంగా శేషారెడ్డి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. 1951 నుండి 2021 వరకు ఎంతో మంది పేద విద్యార్థులకు అత్యుత్తమైన విద్యను అందించిన ఘనత శేషారెడ్డి ఉన్నత పాఠశాలదని వారన్నారు. బుగ్గన వంశస్తులైన బి.ఎస్.రాంమోహన్‌రెడ్డి సొసైటీ ప్రెసిడెంట్‌గా వ్యవహరించేవారని ఇటీవలే ఆయన మరణంతో కుమారుడు బి.ప్రీతమ్‌రెడ్డి ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్నారన్నారు. బుగ్గన కుటుంబీకులు ఎన్నో ఏళ్లగా బేతంచెర్ల మండలంలో అందిస్తున్న సేవలు అందరికి తెలిసిందేనని ఏమి తెలియకుండా టీడీపీ నాయకులు ఆరోపణలు చేయడం తగదన్నారు. 2021లో ప్రభుత్వం విద్యార్థులను, ఉపాధ్యాయులను స్వాధీనం చేసుకున్న తరువాత రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మంజూరు చేయించినటువంటి జిల్లా పరిషత్ పాఠశాల, ఐటీఐ, పాలిటెక్నిక్, స్కిల్ డెవలప్‌మెంట్, రెడ్డీస్ ల్యాబ్ ఆధ్వర్యంలో నడుస్తున్న నర్సు ట్రైనింగ్, డ్రోన్ శిక్షణ వంటి వాటి నిర్వహణకై నూతన భవనాల నిర్మాణానికి సమయం పడుతుందనే ఉద్దేశ్యంతో శేషారెడ్డి ఉన్నత పాఠశాలను ఉచితంగా ఇచ్చి వాటిని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇలాంటివి తెలియకుండా ఆరోపణలు చేయడం తగదన్నారు. అనేక విద్యా సంస్థలను మంజూరు చేయించడంతోపాటు వాటి నిర్వహణకై ప్రస్తుతం ఉచితంగా శేషారెడ్డి ఉన్నత పాఠశాల భవన సముదాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. తదనంతరం వాటిలో ఉత్తమ విలువలతో కూడిన ఆంగ్లమాధ్యమంలో విద్యా బోధన అందించాలనే ఉద్దేశ్యం ఉందన్నారు. ఇప్పటికైనా నిజనిజాలు తెలుసుకుని మాట్లాడాలని వారన్నారు. ఏదైనా కబ్జా చేసి ఉన్నా బాడుగలకు పాఠశాల స్థలాన్ని వినియోగిస్తున్నట్లు నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధమని వారన్నారు. డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ అవినీతి బాగోతాన్ని ఆధారాలతో సహా నియోజకవర్గంలో ఎక్కడైనా నిరూపించేందుకు సిద్ధమని దీని పై బహిరంగకు సిద్ధమా అని వారు సవాల్ విసిరారు. వారితోపాటు వైసీపీ నాయకులు ముర్తుజావలి, గూని నాగరాజు, రుద్రవరం నారాయణ, పుసులూరు మురళీకృష్ణ, కోడె వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## గొడుగు నీడకు.. వజ్రం వరించేనా..!

**మద్దికెర, జూన్ 13, ప్రభాతవార్త :** మండలంలోని పెరవలి, బసినేపల్లి, మదనంతపురం తదితర గ్రామాల్లో వజ్రాల వేట శరవేగంగా కొనసాగుతుంది. వృద్దులు, వికలాంగులు, పిల్లలతో సహా వారి అదృష్టాన్ని పరీక్షించుకోవడం కోసం పొలాల బాట పట్టారు. కొందరు మహిళలు గొడుగు నీడన వజ్రాల వేట కొనసాగిస్తుంటే మరికొందరు టోపి, టవల్ ధరించి వేట కొనసాగిస్తున్నారు. దీనంతటికి కారణం గత వారంలో రూ.2కోట్లు విలువ చేసే వజ్రం ఒక వ్యక్తికి లభ్యమైందని తెలియడంతో గుంటూరు, విజయవాడ, బెంగళూరు, హైదరాబాద్, బళ్లారి, హోస్పేట్ తదితర ప్రాంతాల నుండి వలస వచ్చామని అనేకమంది వజ్ర వేటగాళ్లు తెలిపారు. ముఖ్యంగా ఈ ఏడాదిలో అతి ఖరీదైన వజ్రాలు పలువురికి దొరకడం జరిగిందని తెలుసుకుని ఇంత దూరం ఆశ కలిగి వచ్చామని ప్రభాతవార్తకు తెలిపారు.

## బయోమెట్రిక్‌పై అవగాహన

**ఆళ్లగడ్డ, జూన్ 13, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పరిధిలోని అహోబిలం సచివాలయం నందు మంగళవారం ఇటీఆర్డీ సాహేర్ ఉశేన్, ఎంపీడిఓ మహబూబ్‌ఖాన్‌ల అధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ఆర్ భీమా సర్వేసుపై బయోమెట్రిక్, డ్రస్‌కోడ్ గురించి వీరికి అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలో అభివృద్ధిలో భాగంగా నూతన సచివాలయం, ఆర్బీకే, పిహెచ్‌సి సెంటర్లను అంగన్‌వాడీ సెంటర్లను విజిట్ చేయడం జరిగింది.

## ఉద్యోగ సంఘ నేతల ముసుగులో ఉద్యోగులకు అన్యాయం చేయడం తగదు

**కర్నూలు న్యూసిటి, జూన్ 13, ప్రభాతవార్త:** ఉద్యోగుల పట్ల జగన్ తీసుకున్న నిర్ణయాలు ముక్తకంఠంతో ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. సంఘ నాయకులకు మాత్ర అహ..ఓహు అని అనడం తప్ప ఉద్యోగులు న్యాయమైన కోర్కెలు సాధించడంలో విఫలం కావడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అశోక్‌బాబు పేర్కొన్నారు. ఉద్యోగులకు ఎన్నికల ముందు సిపిఎస్ రద్దుచేస్తామని హామి ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాల తరువాత ఉద్యోగులు అనేక పోరాటాలు చేసి నిర్బంధాలకు గురైతే ఉద్యోగుల్లో వ్యతిరేకత వచ్చిందని నాయకులకు పదవి విరమణ తరువాత పదవులు అశచెట్టారెమో గానీ సిపిఎస్ స్థానంలో జిపిఎస్ అంటేనే సంకలు గుద్దుకొని ఇంతకన్నా మంచి జరగదని సన్మానాలు చేయడం సిగ్గుచేటన్నారు. 11 పిఆర్‌సి కమిషన్ ఇచ్చిన నివేదిక తేల్చకుండా జగర్ సర్కార్ 12వ పిఆర్‌సిని ఏర్పాటు చేయడం పట్ల ఉద్యోగులు అగ్రహం చెందుచున్న విషయం నాయకులకు తెలియదా అన్నారు.

## వైకాపా పాలన అంతా భూ కుంభకోణాల మయం

**నంద్యాల టెక్కె, జూన్ 13, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్‌రెడ్డి అధ్వర్యంలో వైకాపా ప్రభుత్వ పాలన అంతా అవినీతితో, దోపిడీతో, భూ కుంభకోణాలతో మారిపోయిందని నంద్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి చింతలయ్య అరోపించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారంనిర్వహించిన సమావేశంలో దాసరి చింతలయ్య మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాష్ట్రానికి 2.30 లక్షల కోట్లు అర్థికసాయం అందించినట్లు ప్రకటించారని దీనిపై ముఖ్యమంత్రి వాస్తవాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులు జగన్ క్యాడర్ స్వాహాచేస్తున్నారని హోంమంత్రి అరోపించడం చుస్తే అనుమానాలకు తావిస్తుందని వాస్తవాలు బయటపెట్టాలని ముఖ్యమంత్రిని కోరుతున్నామన్నారు. ఏపీలో 25 ఎంపీ సీట్లకు గాను 20 సీట్లల్లో బిజెపి, అనుబంధ పార్టీలను గెలిపించాలని కోరడం మర్మమేమిటో తెలపాలన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు బిజెపికి మద్దతు ప్రకటించి ఆంధ్రప్రదేశ్‌కు తీరని ద్రోహం చేస్తున్నాయన్నారు. అమిత్‌షా ప్రకటనలపై వైకాపా, టిడిపి, జనసేనలు స్పందించేందుకు కూడ సాహసించడం లేదని దీన్ని బట్టి చుస్తే వీరి మౌనం బాజపాకు మరింత బలం చేకూర్చినట్లే అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఏపీకి ప్రత్యేకహోదాపై మొదటి సంతకం చేస్తారని చింతలయ్య పేర్కొన్నారు. కోశాధికారి ఎస్‌వైడి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బి శివారెడ్డి, ఆనందరావు, రఫీ, రత్నమయ్య, పాల్గొన్నారు.

## బదిలీ అయిన హెచ్‌ఎం జంబులన్నకు సన్మానం

**వెల్దుర్తి, జూన్13, ప్రభాతవార్త :** వెల్దుర్తి జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న జంబులన్న ఇటీవల బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా 1988-89 బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థుల సంఘం నాయకులు పామయ్య యాదవ్, హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు మంగళవారం హెచ్‌ఎంను శాలువ, మెమొంటొతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెల్దుర్తి జడ్పీ హైస్కూల్‌లో చదువుకొని ఇక్కడే హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఉపాధ్యాయులు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ

**వెల్దుర్తి, జూన్13, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేసినట్లు ఎంఇఓ ఇందిర తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ జగనన్న విద్యార్థుల భవిష్యత్తుకై నాడు-నేడు కింద కోట్లాది రుపాయలతో పాఠశాలలను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దారన్నారు. బడులు తెరచిన వెంటనే విద్యార్థులకు ఈ కిట్లను ఇస్తున్నామన్నారు. వెల్దుర్తి బాలుర జడ్పీ హైస్కూల్ నూతన హెచ్‌ఎం రామనాయక్, ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, విద్యా కమిటీ ఛైర్మెన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**పత్తికొండ, జూన్ 13, ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని యువతీ, యువకులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్నూలు జిల్లా నైపుణ్యాభివృద్ధి శిక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన మెగా జాబ్‌మేళాను ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, డిఆర్‌డిఏ పిడి, డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెగా జాబ్‌మేళాలో హెటరో, టీసీఎల్, అరబిందో, ఫార్మా, ఫ్లిప్‌కార్డు తదితర కంపెనీలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిపి, నాయకులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక మృతి చెందిన ఖాజా కుటుంబానికి ఆర్థిక సాహాయం

**గోనెగండ్ల జూన్ 13 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఖాజా గత నెల క్రితం అప్పుల బాధ తాళలేక మృతి చెందారు. మృతిని కుటుంబానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు గోనెగండ్ల మండల టీడీపీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి, ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ ఖాజా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ నాయకులు మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు, బేతాళ బడేసాహెబ్, నూరఅహ్మద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఏ చిన్న సమస్య వచ్చిన తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు రమేష్‌నాయుడు, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, శ్రీధర్ నాయుడు, ఫకృద్దీన్(చంటి)మదీన. ఉట్ల రంగస్వామి. కొంతింటి ఫకృద్దీన్, రామాంజినేయులు, మునిస్వామి, రహంతుల్లా, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## 12 వసంతాలు పూర్తి చేసుకున్న రాఘవ లారెన్స్ ఫౌండేషన్

**- రాఘవలారెన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు**

**ఆదోనిలీగల్, జూన్13, ప్రభాతవార్త ;** రాఘవ లారెన్స్ ఫౌండేషనన్‌స్థాపించి 12 సంవత్సరాలు పూర్తి అయ్యిందని ప్రెసిడెంట్ ఎస్.నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ గద్వాల్ తాహిల్‌హుసేన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు రక్తదాన కార్యక్రమ్నాన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానంతో ప్రారంభించి దాదాపుగా అన్ని సేవా కార్యక్రమాల్లో ఎపాలలుపంచుకొని ఆపదలో ఉన్న వారి అందరికీ సేవలు అందిస్తున్నామన్నారు. రాఘవ లారెన్స్ చూపిన సేవామార్గంలో ముందుకు నడుస్తున్నామన్నారు. అలాగే పేద ఇంటి ఆడపడుచులకు బట్టలు, కట్టు మిషన్లు, వికలాంగులకు వీల్‌చైర్లు, చదువుకునే వారికి చేయూత, గర్భిణీలకు రక్తదానం చేయడం, వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను ఫౌండేషన్ ద్వారా చేపట్టడం జరిగిందన్నారు. మున్ముందు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామన్నారు. ఇప్పటివరకు దాదాపు రెండు లక్షల మందికి పైగా రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఏపీ, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్రల్లో రక్తహీనతతో బాధపడుతున్న వారికి మేమున్నామంటూ ఫౌండేషన్ ద్వారా రక్తం అందించడం జరిగిందన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్ననలు పొందడం జరిగిందన్నారు. టీచర్లు, విద్యార్థులు, కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా తమ ఫౌండేషన్‌లో చేరి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కౌతాళం జూనియర్ కాలేజీలో కామర్స్ సార్, బదినేహాల్ గ్రామంలో చిన్నా, రమేష్ , పి.ఖాదర్‌బాషా మంత్రాలయం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి చాలామంది స్వచ్ఛందంగా సంస్థకు కావాల్సిన అన్ని సదుపాయాలను సమకూర్చేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యరకమంలో ఫౌండేషన్ ట్రెజరర్ ఎస్‌పి రమేష్, జాయింట్ సెక్రటరీ పి.రంగస్వామి, మంత్రాలయం వైస్ ప్రెసిడెంట్ ఎస్.చిన్న, సెక్రటరీ పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం రవాణాపై దాడులు.. ఒకరు అరెస్ట్

**ఆదోనిటౌన్, జూన్13, ప్రభాతవార్త ;**



మండలంలోని చిన్నహరివాణం బస్ స్టాప్ వద్ద ఆదోని పట్టణానికి చెందిన బోయ కొండయ్య అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడినట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ విలేకరులకు మంగళవారం తెలిపారు. సదరు వ్యక్తి మోటార్‌సైకిల్‌పై నాలుగు బాక్సుల కర్ణాటక మద్యం రవాణా చేస్తుండగా గుర్తించి అరెస్టు చేసినట్లు చెప్పారు. ప్రాపర్టీని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్‌ఐలు శివప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, పీసీలు సోమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ఆదర్శం

**చాగలమర్రి, జూన్13, ప్రభాతవార్త:**



సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే మన రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారని ఆళగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన చాగలమర్రి పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ బాబులాల్, మండల అధ్యక్షులు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల అమలులో గత ప్రభుత్వానికి ఇప్పటి వైసీపీ ప్రభుత్వానికి గల తేడాను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫీ, ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్, ఎంపిటిసిలు పత్తి నారాయణ, లక్ష్మిరెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ జావీద్, చక్రం బీడీ అధినేత షబ్బీర్, సింగిల్‌విండో అధ్యక్షులు దస్తగిరి, తోడేళ్లపల్లి సర్పంచ్ గోవిందయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు జగదీశ్వరరెడ్డి, ఖాదర్ బాషా, బురానుద్దీన్, గణేష్‌రెడ్డి, వెంకటరమణ, ఆర్ఎస్ఎస్ రమణ, నాగేంద్ర కుమార్, ఐడియా బాబు, రమణారెడ్డి, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, అబ్దుల్లా, ఇబ్రహీం, పగిద్యాల బాబు, రంగయ్య, ఎంపిడివో మహమ్మద్ దౌలా, ఏవో రంగనేతాజీ, ఎంఈవో అనురాధ, ఏఈలు కొండారెడ్డి, షాజహాన్, షఫీవుల్లా, ఇన్‌చార్జ్ ఈవోపీఆర్ సుదర్శన్‌రావు, ఏపీవో నిర్మలాదేవి, వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

**చాగలమర్రి, జూన్13, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలో జగనన్న లేఔట్లలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ డీఈ నాగరాజు కోరారు. మంగళవారం ఆయన చాగలమర్రిలోని మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, హౌసింగ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలు నిదానంగా కొనసాగుతున్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లబ్దిదారులతో చర్చించి ఇళ్ల పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో మహమ్మద్ దౌలా, ఇన్‌చార్జ్ ఈవోపీఆర్‌డీ సుదర్శన్‌రావు, హౌసింగ్ ఏఈ షఫీవుల్లా, హౌసింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు అరికట్టండి

**పత్తికొండ, జూన్13, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో అక్రమ కట్టడాలను అరికట్టాలని పట్టణ ప్రజలు, ఎస్సీ కాలనీ ప్రజలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసింహుడికి మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు నరసింహుడు, నరసన్న, జయసింహం, గోవిందరాజులు మాట్లాడుతూ పట్టణంలో అక్రమ కట్టడాలు అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. పట్టణంలోని రామచంద్రాపురం రహదారిలో ఎద్దులబండ్లు, లారీలు, ట్రాక్టర్లు ఆ ప్రదేశంలో వెళ్లేటివని ఆ దారికి అడ్డంగా అక్రమ కట్టడాలు కడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. అలాగే పట్టణంలోని సందుల్లో కూడా మెట్లు, సన్‌సైడ్ రోడ్డు ముందుకు కడుతున్న చాకలి రవికుమార్ పై చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. పత్తికొండ పట్టణంలో సరైన పరిపాలనలేక పరిపాలన విభాగం విఫలం చెందడం వల్లనే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నా ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. పట్టణంలోని వీధుల్లో మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు ఎవరికి చేతనైనంత వారు దోచుకుంటూ ఇలాంటి అక్రమ కట్టడాలను పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. గ్రామ పంచాయతీ అధికారుల చేతుల తడిపితే ఎన్ని పర్మిషన్లు అయినా ఇస్తున్నారని వారన్నారు. అదే పరిపాలన విభాగంలో అధికారులు సరిగ్గా పనిచేయరని అలాగే అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారని వారు ఆరోపించారు. బ్లూప్రింట్‌తో కొత్తగా నిర్మాణం చేపట్టే లబ్దిదారుల నుండి వేలకు వేలు దండుకుంటున్నారన్నారు. కొంత మంది బడాబాబులు పట్టణంలో నాలుగుఐదంతస్తుల భవన నిర్మాణాలు చేపడుతున్న కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని వారు అన్నారు. ఇలాంటి అధికారుల పై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## అమ్మవారి జీవితచరిత్ర

**పత్తికొండ, జూన్13, ప్రభాతవార్త:** పత్తికొండ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జీవితచరిత్రను బెంగుళూరుకు చెందిన వేమన సుబ్రహ్మణ్యం గుప్త ముఖ్యమైన విషయాలను ఆర్యవైశ్యులకు తెలియజేశారు. ఈనెల 11 నుండి 13వ తేది వరకు అమ్మవారి జీవిత్ర చరిత్రను ఆర్యవైశ్యులకు తెలియజేశారు. అమ్మవారు పశ్చిమ గోదావరి జిల్లాలో అమ్మవారి పెనుగొండ క్షేత్రంలో ఏ కొండలో లేకపోయినప్పటికి ఈ నగరానికి ఆమె పేరు ఎలా వచ్చిందని ఆ పెనుగొండ పూర్తి పేరు ఏమిటని వాసవీదేవి తల్లిదండ్రులైనా కుసుమషష్ఠి కుసుమబ్రమణం దంపతులకు ఒకే విధానమైన పేరు ఎలా వచ్చిందని ఆర్యవైశ్యులకు ఆయన తెలియజేశారు. ప్రతి హిందు గర్భిణీ స్త్రీ ప్రాథమిక, ద్వితీయ ప్రసవంలో పుట్టిందని మూడవ ప్రసవం అత్తగారి ఇంటిలోనే జరిగిందన్నారు. మేనరికం, వివాహం, ఆరోగ్యం, విరోధములు, మేనరిక వివాహవంతులు, సుఖవంతులు కారణమని వాసవీదేవిని గుర్తించారన్నారు. ప్రతి నిత్యం వాసవీమాతకు ఆలయంలో అమ్మవారి దర్శనం చేసుకుని అమ్మవారి ఆశీస్సులను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు ఈర్లదిన్నె మమత, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఈర్లదిన్నె రమేష్ బాబు, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, చిత్రాల లక్ష్మినారాయణ, విశ్వనాథ్, బొంతల సుబ్రహ్మణ్యం, రాజు నారాయణ గుప్త, చెక్క లక్ష్మినారాయణ, పోతుగంటి రమేష్‌బాబు, నాగరాజు, చిట్టెం ఈరన్నశెట్టి, చిట్టెం వీరేష్, చెక్క గోపాల్, చిత్రాల చంద్రశేఖర్‌బాబు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భయాందోళనకు గురి చేయడం దారుణం

**మద్దికెర, జూన్ 13, ప్రభాతవార్త :**

జనసేన పత్తికొండ నియోజకవర్గ నాయకుడు రాజశేఖర్ కుటుంబంపై గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి 11గంటల సమయంలో వెళ్లి రెక్కి నిర్వహించి భయబ్రాంతులకు గురి చేయడం దారుణమని మండల జనసేన నాయకులు శాంతరాజ్, అజయ్‌కుమార్, అశోక్‌లు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఎదిగే నాయకుడిని ఓర్వలేక అనగదొక్కడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. దుండగులు గృహంపైకి ఎక్కి పకడ్బందీగా ఏదో చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ దురాక్రమానికి పాల్పడ్డారన్నారు. భవిష్యత్తులో మా నాయకునికి ఏమైన జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రాజకీయ కుట్ర దాగి ఉందా..లేదా..అని పోలీసులు విచారణ చేసి దుండగులను వెంటనే పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు.

## జూలై 7న జరిగే జనజాగృతి సభను జయప్రదం చేయాలి

**పత్తికొండ, జూన్ 13, ప్రభాతవార్త**

జూలై 7వ తేదీన విజయవాడలో జరిగే మాదిగల జనజాగృతి సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం జనజాగృతి సభ కరపత్రాలను విడుదల చేశారు. ఎస్‌సి ఉమ్మడి రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని 1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించడం జరిగిందన్నారు. జూలై 7న ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరుగు మాదిగల జనజాగృతి సభ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో జరుగుననన్నారు. కావున ఈసభను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పి పులికొండ మాదిగ, జిల్లా నాయకులు మారెల్ల చిన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పెండేకల్ రాజు, పత్తికొండ మండల కన్వీనర్ బి సుధాకర్ మాదిగ, కె రంగస్వామి మాదిగ, బి ధనుంజయ, ఏ రంగస్వామి, రంగప్ప, తుగ్గలి మండల నాయకులు రాజేంద్ర, నరేష్ పాల్గొన్నారు.

## నిర్ణిత సమయానికి పనులు పూర్తి చెయ్యండి

**కొత్తపల్లి, జూన్13, ప్రభాతవార్త :** నిర్ణిత సమయానికి పనులు పూర్తిచేయ్యాలని ఎంపీడీవో మేరీ అన్నారు. ఆమె మంగళవారం మండలం లోని గువ్వలకుంట్ల గ్రామ సచివాలయంలో సమావేశం ఏర్పాటుచేసి పలురికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్ బీమా నమోదు వాలంటీర్‌లు సమయానికి పూర్తి చేయాలన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందేలాచూడాలన్నారు. పథకాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అక్నాలెజ్మెంట్ , ఈ కేవైసి త్వరగాపూర్తిచేయాలన్నారు. ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరువెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ షేక్ చాందిని, సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు పాల్గొన్నారు.

## గుంటూరులో జరిగే ఏఐవైఎఫ్ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**ఆలూరు, జూన్ 13, ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో జూన్ 27 నుండి 30వ తేదీ వరకు అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణ తరగతులకు జిల్లా నుండి అధిక సంఖ్యలో ఏఐవైఎఫ్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మోడల్ స్కూల్ నందు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కారుమంచి మాట్లాడుతూ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేస్తూ యువకుల ఓట్లను కొల్లగొట్టి అధికారం చేపట్టిన తర్వాత యువతకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేస్తున్నారన్నారు. కేంద్రంలో మోడీ నేను అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి 9సం॥లు గడుస్తున్నా ఉద్యోగాలు భర్తీ చేయకపోగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ ఉద్యోగాలలో కూడా యువతలో మతం అనే మత్తు నింపుతూ కాలయాపన చేస్తున్నాడు తప్ప దేశంలో యువతకు మెరుగైన వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. 2019ఎన్నికల ముందు ప్రతిపక్షంలో ఉన్న జగన్ నిరుద్యోగుల సమస్యలు నేను విన్నాను..నేను చూశాను..మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చి నాలుగేళ్లైనా జాబ్ క్యాలెండర్ హామీని గాలికి వదిలేసి యువతను పూర్తిగా నట్టేట ముంచాడని వారు మండిపడ్డారు. ఇలా ప్రభుత్వాలు యువతను అవసరానికి ఉపయోగించుకుని వారి గురించి పట్టించుకోని ప్రభుత్వాలను నిలదీయడానికి ఈ నెల 27నుండి 30వరకు రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్నాయని ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు మునిస్వామి, ఏఐవైఎఫ్ ఆస్పరి మండల కార్యదర్శి రమేష్, నాయకులు రాహుల్, సాయి, షాకీర్, మహేష్, అంజి, సురేష్ నాయక్, వీరేష్ తదితరులున్నారు.

## వైసిపి ప్రభుత్వం విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యత కల్పించింది

**దేవనకొండ, జూన్ 13, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యత కల్పించిందని వైసిపి నాయకులు మీనిగ కృష్ణ, హనుమంతరెడ్డి, సర్పంచ్ తిమ్మక్క భర్త లింగన్న, లక్ష్మణ, స్వామి నాయుడులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదువుకునేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్దపీత వేశారని పేర్కొన్నారు. జగనన్న విద్యాకానుక కింద విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, బ్యాగులు, షూస్ అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామచంద్ర, రంగస్వామి, రంగడు, కౌలుట్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే తమ లక్ష్యం : సర్పంచ్ రంగమ్మ

**హొళగుంద, జూన్ 13, ప్రభాతవార్త :** గ్రామ అభివృద్దే తమ లక్ష్యమని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. మంగళవారం గ్రామంలోని పంచాయతీ సిబ్బందితో స్థానిక తేరుబజార్ నందు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అలాగే గ్రామంలోని డ్రైనేజీ తదితర పనులు చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో నీరు, విద్యుత్ తదితర సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే వాతావరణ ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని కావున వీలైనంత వరకు వృద్దులు, చిన్న పిల్లలు ఇంట్లోనే ఉండాలని సూచించారు.

## విద్యార్థులను విజ్ఞానవంతులుగా మార్చడమే లక్ష్యం

**కర్నూలు రూరల్, జూన్ 13, ప్రభాతవార్త :**



విద్యార్థులను విజ్ఞానవంతులుగా మార్చడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని కర్నూలు మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్లను అభివృద్ధి చేసి పాఠశాల తెరిచిన రోజే బుక్స్, బ్యాగ్, షూ, సాక్సులు, నోట్ బుక్స్ దాదాపు రూ.2400లు విలువ చేసే జగనన్న విద్యాకానుక కిట్లను అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు ఏ విధంగా ఉండేవి వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలు ఎలా అభివృద్ధి చెందాయనేది ప్రజలు గమనిస్తున్నారన్నారు. విద్యార్థిని, విద్యార్థులు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందచేసిన జగనన్న విద్యాకానుక కిట్లను జాగ్రత్తగా ఉపయోగించి బాగా చదువుకుని దేశానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అజాంఖాన్, సర్పంచ్ విద్యాసాగర్, కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షులు డి వాసు, సచివాలయ సిబ్బంది, స్కూల్ కమిటీ ఛైర్మన్ అలీషేర్ భాష, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన ప్రదీప్‌రెడ్డి

**మంత్రాలయం, జూన్ 13, ప్రభాతవార్త:**



పెద్దకడబూరు మండలం హనుమాపురం గ్రామానికి చెందిన ఈరన్న అనేవ్యక్తి సోమవారం తెలంగాణ రాష్ట్రం, వనపర్తి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తాను ప్రయాణిస్తున్న వాహనం బోల్తాపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. సమాచారం తెలుసుకున్న వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈరన్నను ఎంఎల్ఏ ఆదేశాల మేరకు మంగళవారం పరామర్శించాడు. గాయపడిన వ్యక్తి కుటుంబానికి అన్నివధాలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ప్రదీప్‌రెడ్డి హామీ ఇచ్చారు. వీరివెంట వెంకటరామిరెడ్డి, సర్పంచ్ పూజారి ఈరన్న, ఉప సర్పంచ్ రఘు తదితరులు ఉన్నారు.

## ప్రతి పేద విద్యార్థికి అండగా జగనన్న

**పత్తికొండ, జూన్ 13, ప్రభాతవార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవిద్యార్థికి అండగా ఉన్నాడని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సర్పంచ్, ఎంపిపి, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయురాలుతో కలిసి విద్యార్థినీలకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ జగనన్న నాడు-నేడు ద్వారా ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చడమే కాకుండ పిల్లలు బాగా చదవాలంటే వారికి పౌష్టికాహారం కూడా అవసరమని అందుకోసం బడులలో మధ్యాహ్న భోజనం మెనూ కూడా మార్చడం జరిగిందన్నారు. ప్రతి పేద విద్యార్థికి అండగా ఉంటూ పుస్తకాలు, బ్యాగు, షూ, సాక్సులు తదితర వాటిని ఉచితంగా ఇస్తున్నాడన్నారు. పేదవారు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతోనే అమ్మఒడి ప్రవేశపెట్టి తల్లి ఖాతాలో రూ.15వేలు అందచేసి పేద పిల్లల రూపురేఖలు మారుస్తున్నారన్నారు. విద్యాకమిటీ ఛైర్మన్, ప్రభుత్వ అధికారులు, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ



**దేవనకొండ, జూన్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామం నందు మంగళవారం ఎలిమెంటరీ స్కూల్ మరియు హైస్కూల్ నందు జగనన్న విద్యాకానుక కిట్టు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా విద్యపైన ఇన్ని రకాల పథకాలు ఏ రాష్ట్రంలో కూడా లేవన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెనలాంటి పథకాలు నిరుపేదల కుటుంబాలకు తోడ్పాటు అందిస్తాయన్నారు. అలాగే నాడు-నేడు కార్యక్రమం ద్వారా స్కూల్స్ రూపురేఖలు మారుతున్నాయన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మీకు ఎల్లప్పుడు అండగా ఉంటామని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పిల్లలందరు కూడా ఉపాధ్యాయులను గౌరవించి శ్రద్ధగా పాఠాలు విని బాగా చదువుకుని మంచి ప్రయోజనకులై మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలిమెంటరీ స్కూల్ హెచ్‌ఎం ఇమామ్ హుస్సేన్, హైస్కూల్ హెచ్‌ఎం ప్రశాంతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సిఆర్‌పి గంగన్న, వైసిపి నాయకులు మహాలింగడు, మునిస్వామి, రవికుమార్, కనుకటి శ్రీనివాసులు, ఎర్రమల, తిప్పన్న, రంగస్వామి, సునకయ్య, అయ్యన్న, మద్దిలేటి, చాకలి లక్ష్మన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లోకేష్ యువగళం దెబ్బకు ప్రభుత్వంలో చలనం



**ఆదోని రూరల్, జూన్ 13, ప్రభాత వార్త :** లోకేష్ యువగళం పాద యాత్ర ప్రజల్లో చైతన్యాన్ని రగల్చ డమే కాక దున్నపోతు సర్కారులో సైతం చలనం కలిగిస్తోందని టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు బోయ తేజ, ఆదోని నియోజకవర్గ అధ్యక్షులు బెస్త జయసూర్యలు అన్నారు. మంగళవారం టిఎన్ఎస్ఎఫ్ ఆద్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహం నందు నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనేది ఎన్నో ఏళ్లుగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్న పరిస్థితి అన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో ఆదోని టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు జీఓనం.ఎంఎస్ 19 ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయించారన్నారు. ప్రధాన కార్యదర్శి బల్లేకల్లు సూర్య, ఉపాధ్యక్షులు రమేష్, కోడి మహేష్‌లు మాట్లాడుతూ అదే సమయంలో ఆనాడు ప్రతిపక్ష హోదాలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి వైకాపా పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే వెంటనే ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలో వచ్చాక నాలుగేళ్ల పాటు కాలయాపన చేసి దున్నపోతు మీద వర్షం కురుస్తున్న చందంగా ఏమాత్రం చలనం లేకుండా ఉందన్నారు. కార్యదర్శి నూర్, మెహబూబ్, వెంకీలు మాట్లాడుతూ అటువంటి సందర్భంలో యువనేత నారా లోకేష్ ఆదోనిలో జరిగిన బహిరంగ సభలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై వైకాపా సర్కార్ నిర్లక్ష్యాన్ని ప్రజల్లో ఎండగట్టడంతో పాటు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని ప్రకటించడంతో సర్కార్ తీరుపై ప్రజల్లో నెలకొన్న ఆగ్రహ జ్వాలలను పసిగట్టిన ప్రభుత్వం ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేస్తూ ఆఘమేఘాలపై జీఓ జారీ చేసిందన్నారు. ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్‌కి కృతజ్ఞత రూపంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని నియోజకవర్గ కమిటీ సభ్యులు అజయ్, హేమంత్, ధర్మ, గౌతం, మంజు, అభి, రాజేష్, వీరేంద్ర, సిద్ధు, రాజు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక కేంద్రాలను తనిఖీ చేసిన మండల అభివృద్ధిఅధికారి బివి.రమణ



**పగిడ్యాల, జూన్ 13, ప్రభాతవార్త :** జగనన్న విద్యాకానుకకు సంబంధించి నాలుగు కేంద్రాలను మండల విద్యాధికారి బివి.రమణ తనిఖీ చేశారు. మంగళవారం జెవికే కేంద్రంనందు క్వాలిటీ వాల్ మండలంకు మంజూరైన షూస్ 3099 పరిశీలించారు. నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు పరిశీలించి ఏపి మోడల్ స్కూల్‌లో రాగిజావాను విద్యార్థులకు పంపిణీ చేశారు. త్వరగా స్కూల్స్‌కు విద్యాకానుక పంపించి విద్యార్థులకు పంపిణీ చేసి బయోమెట్రిక్ తీసుకోవాలనీ మండల అభివృద్ధి అధికారి బివి.రమణ సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం చింతపండు, బియ్యం, దొండకాయ, చట్నీ చేశారు తృప్తికరంగావుందనీ మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విద్యాశాఖాధికారి సుభాన్ సంతృప్తివ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిమోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సుజన, ఎపిఎం శ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ మారినా..బోర్డులో పేర్లు మారలేదు..!



**తుగ్గలి, జూన్ 13, ప్రభాతవార్త** జ అధికారులు మారినా..సమాచార హక్కు చట్టం బోర్డులో ఎంపిడిఓ, ఏఓ పేర్లు తొలగించలేని స్థితిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపిడిఓ సిబ్బందిని చూసి అర్జీదారులు తికమక పడుతున్న వైనం అందర్ని ఆశ్చర్యపరుస్తోంది. తుగ్గలి ఎంపిడిఓ కార్యాలయంలోని సమాచార హక్కు చట్టం 2005బోర్డుకు గతంలో పనిచేసిన అధికారి పేరే నేటికీ దర్శనమిస్తుంది. కార్యాలయం భవనం బోర్డుపై సమాచార హక్కు చట్టం బోర్డుకు సంబంధించి అప్పిలేటి అధికారి పేరున్న చోట తెల్ల పేపరును అతికించి వదిలేశారు. తుగ్గలి నూతన ఎంపిడిఓగా సావిత్రి భాధ్యతలు స్వీకరించారు. అప్పిలేట్ అధికారి పేరు గల బోర్డుపై రాయాల్సి ఉంది. ప్రజా సమాచార అధికారిగా గతంలో విధులు నిర్వర్తించిన మహబూబ్‌భాష పేరు నేటికీ ఉన్నాయి. అధికారులు మారినా సమాచార బోర్డులో పేర్లు మారడం లేదని, ఇది ఎంపిడిఓ అధికారుల, సిబ్బంది నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతున్నది. ఎంపిడిఓ కార్యాలయానికి వచ్చిన అర్జీదారులు ఇతర అధికారులు సమాచార బోర్డులో ఎంపిడిఓ పేరు లేకపోవడంతో ఆలోచనలో పడుతూ పలువురు విచారిస్తున్నారని ఇకనైనా సమాచార బోర్డులో ఎంపిడిఓ పేరుతో పాటు సంబంధిత సమాచార స్వీకరణ అధికారుల పేర్లు కూడా ప్రచురించాల్సిన అవసరం ఉందని వారు మీడియా ముఖంగా తెలియజేశారు.

## అతిసార నియంత్రణ పై అవగాహన కార్యక్రమం



**బనగానపల్లె, జూన్13, ప్రభాతవార్త:** అతిసార పక్షత్స వాల్లో భాగంగా అతిసార నియంత్రణ పై మండ లంలోని మీరాపురం గ్రామ ప్రజలకు టంగుటూరు ప్రాథమిక వైద్యశాల డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఐడీసీఎఫ్ పోగ్రా మ్‌లో భాగంగా మంగళవారం డాక్టర్ శివధశ ంకరుడు గ్రామాన్ని సందర్శించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ శివశంకరుడు మాట్లాడుతూ అతిసార నియంత్రణలో ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రల ఆవశ్యకతను గురించి వివరించారు. అలాగే పిల్లల్లో నీళ్ల విరేచనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి ప్రజలకు వివరిం చారు. భాగంగా పిల్లల తల్లులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సచివాలయంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. త

## బడిలో అడుగు పెట్టగానే విద్యార్థులకు జగనన్న కానుక



**శిరివెళ్ల, జూన్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కామినేనిపల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ మేర్వ నరసింహారెడ్డి మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న నాడు నేడు ద్వారా ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చడమే కాకుండా పిల్లలు ఉన్నత చదువులు చదవాలని వారికి పౌష్టికాహారం కూడ అవసరమని అందుకోసం పాఠశాలల్లో మధ్యాహ్నభోజన మెను కూడ మార్చడం జరిగిందన్నారు. ప్రతి పేద విద్యార్థికి అండగా ఉంటూ యూనిఫాం, బూట్లు, పుస్తకాలు, బ్యాగులు ఉచితంగా ఇస్తున్నామని పేదవారు ఏవరు చదువుకు దూరం కాకుడదనే ఉద్దేశ్యంతో అమ్మఒడి ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పేద పిల్లల రూపురేఖలు మారుస్తున్నామని జగనన్న ప్రతి విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడాలని ఇంగ్లీషుమీడియం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**ఉయ్యాలవాడ, జూన్ 13, ప్రభాతవార్త:** ఉయ్యావాడ మండలంలోని ఎండిపిఓ కార్యాలయంలోని బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ బుడ్డా భాగ్యలక్ష్మమ్మ పాల్గొంటారని ఆయన తెలియజేశారు. కార్యక్రమానికి మండలంలోని అన్నిశాఖల అధికారులు, సర్పంచ్‌లు తప్పకుండా హాజరుకావాలని ఆయన తెలిపారు.

## జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్‌లో రాయితీ ఇవ్వాలి



**కర్నూలు విద్య, జూన్ 13, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్‌లో జర్నలిస్టుల పిల్లలకు మొత్తం ఫీజులో 60 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్టుల (ఏపీయుడబ్ల్యుజే) డిఈఓ రంగారెడ్డి, సమగ్ర శిక్షప్రాజెక్ట్ అఫీసర్ డా.వేణుగోపాల్, కర్నూలు ఉప విద్యాశాఖాధికారి హనుమంతప్పలను కోరింది. మంగళవారం ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, జిల్లా అధ్యక్షులు ఈఎన్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి మధు, ఉపాధ్యక్షుడు దస్తగిరి సహాయకార్యదర్శులు శివ రాజ్‌కుమార్, అవినాష్, సీనియర్ జర్నలిస్టులు శ్రీకాంత్, శ్రీనాద్‌రెడ్డిలు డిఇఓను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోపనిచేస్తున్న జర్నలిస్టుల్లో చాలమంది చాలి చాలని వేతనాలతో జీవితం సాగిస్తున్నారన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకురావడంలో నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఈ క్రమంలో పిల్లలకు మంచి విద్యను అందించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో జర్నలిస్టుల వినతి మేరకు గతంఓ ఉన్న కలెక్టరు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్‌లో జర్నలిస్టుల పిల్లలకు మొత్తం ఫీజులో 60 శాతం రాయితీ ఇచ్చేవిధంగా అదేశాలు ఇచ్చారన్నారు. గత కొన్నేళ్లుగా జిల్లాలో అన్ని స్కూల్స్‌లో అమలవుతూ వస్తుందన్నారు. అయితే ఈఏడాది కొన్ని స్కూల్స్‌కు జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని డిఇఓ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో మాదిరిగా జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కొనసాగించాలని కోరారు. దీనిపై డిఇఓ స్పందించి జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్‌లో 60 శాతం రాయితీ అందేలా జిల్లాలోని ఎంఇఓలకు అదేశాలు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, విడియో జర్నలిస్టులు దినేష్, సురేంద్ర, నాగేష్, ఫోటో జర్నలిస్టులు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా...

**-ఈనెల 23లోపల రీకౌంటింగ్, రీ వేరిఫికేషన్‌కు ధరఖాస్తు**



**నంద్యాల విద్య, జూన్ 13, ప్రభాతవార్త:** ఇంటర్మీడియేట్ అడ్వాన్స్‌డు సప్లమెంటరీ ఫలితాలు మంగళవారం ప్రభుత్వం విడుదల చేసింది. ఈమేరకు ఇంటరీ మ్డియేట్ సెక్రెటరీ శేషగిరిబాబు రాష్ట్రంలోని అన్ని జూనియర్, కళాశాలలకు ఫలితాలు విడుదలతో పాటు రీకౌంటింగ్, రీ వేరిఫికేషన్ కొరకు ఈనెల 23 తేదిలోపల ధరఖాస్తు చేసుకోవాలని అదేశాలు జారీచేసినట్లు ఆర్ఐఓ గురవయ్యశెట్టి తెలిపారు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ.260ల ప్రకారం రీ వేరిఫికేషన్ సా కన్డు కాఫీ కోసం పేపర్‌కు రూ.1300లు అన్‌లైన్‌లో చెలి ంచాలని వాటితో పాటు హాల్‌టిక్కెట్ నంబరు. పుట్టిన తేది, ఎస్ఎస్‌సి హాల్‌టిక్కెట్ నం. మొబైల్ నం. ఈమెయిల్ ఐడిని ఇంటర్మీడియేట్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆర్ఐఓకు గానీ హెడ్ అఫీసుకు గానీ పోస్టుద్వారా పంపకూడదని ఉత్తర్వులు జారీచేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇంటర్ అడ్వాన్స్‌డు సప్లమెంటరీ ఫలితాల్లో బాలికల హవా కొనసాగింది. మొదటి సంవత్సరం విద్యార్థులు 28,924 మంది పరీక్షకు హాజరుకాగ 20,538 మంది ఉత్తీర్ణతతో 72.59 శాతాన్ని సాధించారు. రెండవ సంవత్సరం విద్యార్థులు 26,126 మంది పరీక్షలకు హాజరుకాగ 19,966 మంది ఉత్తీర్ణతతో 76.42 శాతం సాధించారు. మొదటి సంవత్సరం ఉమ్మడి కర్నూలు జిల్లా 9వ స్థానంలో రెండవ సంవత్సరం 12వ స్థానంలో నిలిచింది. జిల్లాలో మొదటి, రెండవ సప్లమెంటరీ ఫలితాల్లో ఏ కళాశాల్లో కూడ పరీక్షకు ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అందరు పాస్‌కాపోవడం గమనార్హం. ప్రభుత్వ కళాశాలల్లో 54.48 శాతం, కేజీబివిల్లో 67.39 శాతం, ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల్లో 37.48 శాతం సోషల్ వెల్ఫేర్ కళాశాలల్లో 53.14 శాతం ట్రైబల్ కళాశాలల్లో 26.03 శాతం ఉత్తీర్ణత సాధించారు.

## కలెక్టర్ సృజనను కలిసిన డివిఎంసి, టిఏసి మెంబర్ శాంతికుమార్



**దేవనకొండ, జూన్ 13, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ సృజనను కర్నూలు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ (డివిఎంసి)మెంబర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ(టిఏసి) మెంబర్ కాకర్ల శాంతికుమార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి దేవనకొండ మండల సమస్యలు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన మండలం దేవనకొండ అని ఫ్యాక్షన్ ఉన్న ప్రాంతంగా మండలం ఉందని కలెక్టర్‌కు తెలియజేసినట్లు తెలిపారు. మండలంలో దాదాపు హంద్రీనీవా ద్వారా 50ఎకరాలకు సాగునీరు, మండలానికి తాగునీరు అందుతుందన్నారు. ఈ ప్రాంతంలో నేషనల్ బ్యాంకు కూడా లేదన్నారు. కావున రైతులు, వ్యాపారస్తులు, యువత తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. చాలా ఏళ్లుగా బ్యాంకు, డిఎన్‌టి హాస్టల్ సొంతభవనాలు, క్రీడా మైదానం కోసం పోరాడుతున్నారన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ దృష్టికి కూడా మండల సమస్యలు తీసుకెళ్లామన్నారు. త్వరలోనే పరిష్కారం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. జిల్లా సర్వోన్నతాధికారిగా ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని ఆయన కోరారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## 'వైసీపీ నేత అంకిరెడ్డి మృతికి ఎమ్మెల్యే నివాళి'



**కొలిమిగుండ్ల, జూన్ 13, ప్రభాతవార్త :** మండలంలోని చింతలాయపల్లె మజార గ్రామం మధనంతపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, వైసీపీ నేత అంబటి అంకిరెడ్డి(60) అనారోగ్యంతో మృతి చెందడంతో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాళులర్పించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో వున్న అంబటి అంకిరెడ్డి కర్నూల్లో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని తో పాటు, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎర్రబోతుల ఉదయ్‌బాస్కరరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, పలువురు వైసీపీ నాయకులు అంకిరెడ్డి మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుబూతి తెలిపారు.

## రోడ్డు సమస్యను తీర్చండి మహాప్రభు..!

**:- సర్పంచ్‌లకు రోడ్డు సమస్యను తీర్చాలని వినతిపత్రాలు అందచేసిన జేఏసి సభ్యులు**



**హొళగుంద, జూన్ 13, ప్రభాతవార్త** జిల్లా కేంద్రానికి 130కి.మీల దూరంలో ఉన్న హొళగుంద వయా హెబ్బటం, ఆదోని రోడ్డుకు మరమత్తు పనులు చేపట్టండి మహాప్రభు అంటూ మండలంలోని సర్పంచ్‌లకు జేఏసి సభ్యులు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా మంగళవారం జేఏసి సభ్యులు మాట్లాడుతూ ధణాపురం-హొళగుంద రోడ్డు సాధనలో భాగంగా రెండోరోజు మండలంలోని గ్రామాల సర్పంచ్‌లను ఆయా గ్రామాల్లోని జేఏసి సభ్యులు కలిసి వినతిపత్రాలు అందచేశారు. మండలంలో ప్రతి గ్రామ పంచాయతీ తరుపున మాకు రోడ్డు కావాలి..ధణాపురం-హొళగుంద రోడ్డు సమస్యను తీర్చాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని సంబంధిత శాఖల మంత్రులు, జిల్లా మంత్రులను కోరుతూ గ్రామ పంచాయతీ తీర్మాణం చేయాలని సర్పంచ్‌లను జేఏసి సభ్యులు కోరారు. సర్పంచ్‌లు చేసిన గ్రామ పంచాయతీ తీర్మాణం కాపీలతో పాటు ఆయా గ్రామాల ప్రజల తరుపున వినతిపత్రాన్ని కూడా భాద్యులకు పంపించాలని వారు కోరారు. అయితే మండలంలోని ప్రధాన రహదారి అయిన ఆదోనికి వెళ్లాలంటే హెబ్బటం, వందవాగిలి, ఇంగళదహాల్, పెద్దగోనెహాల్ తదితర గ్రామాల నుండి నిత్యం రైతులు, విద్యార్థులు, ప్రజలు హొళగుందలోని తహశీల్దార్, ఎంపిడిఓ, విద్యుత్ శాఖ కార్యాలయాలకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారన్నారు. గత 20రోజుల నుండి ఆర్టీసి డిపో అధికారులు ఈ రోడ్డు మార్గంలో బస్సులు నడపడం నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా ఈ నెల 12న పాఠశాలలు పున:ప్రారంభం నేపథ్యంలో విద్యార్థులకు హొళగుంద జిల్లా పరిషత్ హైస్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రైవేటు విద్యార్థులు రావాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే వందవాగిలి, హెబ్బటం, లింగంపల్లి తదితర గ్రామాల నుండి ధణాపురం ప్రైవేటు స్కూల్‌లో విద్యనభ్యసించడానికి వెళ్తున్న భాదలు వర్ణణాతీతమని తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థుల ఇబ్బందులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్డుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఆర్టీసి బస్సులను నడపాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ గవి సిద్దన్నగౌడ్, ప్రెసిడెంట్ హమీద్, సెక్రటరీ కన్నారావు, కిందిగేరి రాజా, చికెన్ మాభాష, వెంకటేష్, పీరన్న, ముల్లా షఫీ, వజీర్, మంగన్న, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులను పరిశీలించిన జేసి

**-జగనన్న విద్యాకిట్ల పంపిణిలో అవినీతి ఉండరాదు**



**నంద్యాల విద్య, జూన్ 13, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు పునః ప్రారంభమైన నేపధ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పెండింగ్‌లో అదనపు తరగతి గదులు, టాయిలెట్ నిర్మాణాలు, నాడు నేడు పనులు మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టరు టి నిశాంతి అకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లావిదా్యశాఖాధికారి మర్రెడ్డి అనురాధ అధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో జరుగుతున్న నాడు నేడు పనులతో పాటు విద్యాకిట్ల పంపిణి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు నేడు పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అయా పాఠశాలల హెచ్‌ఎంలు శ్రద్ధ తీసుకునేలా చర్యలు తీసుకోవాలని డిఇఓను అదేశించారు. జగనన్న విద్యాకానుక కిట్లు నాణ్యతగా ఉన్నాయని అభినందించారు. విద్యార్థులతో జేసి ముచ్చటిస్తు బాగా చదివి విద్యలో రాణించిన వారికి భవిష్యత్తులో తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తాను ఐఎఎస్ కావాలన్న గమ్యాన్ని స్థిరించుకొని ఆమేరకు కష్టపడి చదివితే సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించారు. చదువుపట్ల అసక్తి పెరిగే విధంగా ఉండాలని సూచించారు. సమావేశంలో సెక్టోరియల్ అధికారి లలితకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు కృషి చేయాలి

**● జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్..**

**కర్నూలు క్రైమ్, జూన్, 13, ప్రభాతవార్త :-** జిల్లా పోలీసు యంత్రాంగం ఒక టీమ్ వర్క్‌గా భాగా పని చేయిలని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని డిఎస్పీలు సిఐలు ఎస్సైలతో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగేఆ జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడారు. జిల్లా ఎస్పీగా భాధ్యతలు చేపట్టిన తర్వా మోదటిసారిగా నేర సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కర్నూలు పత్తికోండ ఆదోని సబ్ డివిజన్‌లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా



తీశారు. దోంగతనాలు జరగకుండా రాత్రి గస్తీని పెంచాలన్నారు. పోలీసు స్టేషన్ ఆశ్రతయించే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యహరించాలన్నారు. కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ రిపోర్ట్స్ మెడికల్ సరి ్ఫికెట్స్ త్వరగా తెప్పించి ప్రతి అధికారి ఛాలెంజ్‌గా తీసుకోని కేసులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయ్యే కేసులను ఎఫ్ఐఆర్ నమోదు దగ్గర నుంచి ఫైనాల్ ఛార్జిషిట్ వరకు సిసిటిఎన్ఎస్ అప్లికేషన్‌లో నమోదు చేయాలన్నారు. స్పందన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాలకు వచ్చిన ఫిర్యాదుల పె త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శించకూడదన్నారు. సుస్థిరాబివృద్ధి లక్ష్యాలలో భాగంగా మహిళల పై నేరాలు ఆస్తి నేరాలు జరగకుండా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలన్నారు. త్రిబుల్ రైడింగ్ నియంత్రించాలన్నారు. పాఠశాలలు ప్రారంభమైనందున స్కూల్ బస్సులు ఫిట్ నెస్ ఉండే విధంగా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడాలన్నారు. దిశ యాప్‌లు డౌన్ చేయించాలన్నారు. ఎన్నికలు రాబోతున్నందున గ్రామాల సందర్శన పల్లెనిద్ర కార్యక్రమాలు చేపట్టాలన్నారు, ఒక్కో పోలీసు అధికారి 10 పెండింగ్ కేసుల దర్యాప్తులు చేపట్టాలన్నారు. నేర రహిత సమాజముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టు లో శిక్ష పడే విధంగా చేయాలన్నారు. సాక్షుల విచారణ వాంగ్మూలం కోర్టుకు సమర్పించడంలో భాధ్యత తీసుకోవాలన్నారు. శిక్షల శాతం పెంచి బాధితులకు న్యాయం జరిగేలా చేయాలన్నారు. నిజాయితీ వ్యవహరించాలన్నారు. ముఖ్యమంత్రి బందోబస్తు యువగళం బందోబస్తు అక్రమ మద్యం రవాణా చేస్తున్న నిందితుల అరెస్టు మొబైల్ రికవరీ మేళా 2 నెలల కాలంలో జిల్లా పోలీసులు చేసిన వివిధ కార్యక్రమాలలో ప్రతిభ కనబరచిన పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు. మొత్తం 61 మంది పోలీసులకు ప్రశంసా పత్రాలు జిఎస్ఈలు నగదు రివార్డు అందజేశారు. 5 మంది డిఎస్పీలు 22 మంది సిఐలు 10 ఎస్సైలు 24 మంది పోలీసు కానిస్టేబుళ్ళు ప్రశంసాపత్రాలు అందజేశారు. 5 మంది డిఎస్పీలలో విజయ్ శేఖర్ శివ నారాయణ స్వామి శ్రీనివాసులుల యుగంధర్ బాబు నాగభూషణం ఉన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి సర్కార్ లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు డిఎస్పీలు విజయ్ శేఖర్ శివనారాయణ స్వామి శ్రీనివాసులు సుధాకర్ రెడ్డి శ్రీనివాస రెడ్డి యుగంధర్ బాబు నాగభూషణం సీతా రామయ్య మరియు సిఐలు ఎస్సైలు తదితరులు పాల్గోన్నారు.

## పేదప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం : ఎమ్మెల్యే శ్రీదేవి



**మద్దికెర, జూన్ 13, ప్రభాతవార్త :** పేదప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మె ల్యే శ్రీదేవమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మద్దికెరలో ఎమ్మెల్యే శ్రీదేవి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో గడప గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమమే మన ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకం అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతు ందన్నారు. చెప్పుడు మాటలతో ఉండే ప్రభుత్వం కాదని చేసి చూపించే ప్రభుత్వమే వైసిపి ప్రభుత్వం అన్నారు. నాడు మండలానికి ఇచ్చిన హామీలు 80శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. మరో 20 శాతం త్వరలో పూర్తి చేసి మరింత ప్రజాదరణ పొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి, ఎంపిపి అనిత యాజవ్, సర్పంచ్ బండారు సుహాసిని, ఎంపిటిసిలు, వార్డుమెంబర్లు తదితరులున్నారు.

## ప్రతిభను వెలికితీయడానికే క్రికెట్ పోటీలు

**– అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి**
**– విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన కాటసాని తిరుపాల్‌రెడ్డి**



**బనగానపల్లె, జూన్13, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో శ్రీ చౌడేశ్వరిదేవి సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మంగళవారం అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కాటసాని తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు సాంస్కృతిక క్రీడా పోటీలకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి క్రీడాకారుల ప్రతిభ వెలికి తీయాలన్న లక్ష్యంతోనే క్రికెట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. అందులో భాగంగానే నందవరం గ్రామంలో శ్రీ చౌడేశ్వరిదేవి క్రికెట్ టోర్నమెంట్ వారు నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.20వేలను వైఎస్సార్‌సీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి, రెండవ బహుమతి రూ.10వేలను అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, మూడవ బహుమతి రూ.5వేలను బనగానపల్లె పట్టణానికి చెందిన లాయర్ నాగేశ్వరరెడ్డి, నాల్గవ బహుమతి రూ.3వేలు నాగమద్దిలేటిలు బహుమతులు ప్రకటించడమే కాకుండా మొదటి బహుమతి రాఘవ 11ఎస్ టీమ్‌కు రూ.20వేలు, రెండవ బహుమతి విజేత నందవరం బాలు టీమ్‌కు రూ.10వేలు, మూడవ బహుమతి విజేత థండర్స్ టీమ్‌కు రూ.5వేలు, నాల్గవ బహుమతి విజేత గేల్ టీమ్‌కు రూ.3వేలు బహుమతులను అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నందవరం గ్రామ వైసీపీ నాయకుడు పి.ఎల్.శివలింగారెడ్డి, కాటసాని ఓబుళరెడ్డి యూత్ సభ్యులు పాపిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి, అత్తార్ అఖిల్ హుస్సేన్, విద్యా కమిటీ చైర్మన్ వెంకటరమణ, క్రికెట్ నిర్వాహకులు కె.బాలు, హరిగోవిందు, నందు, నాని, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**ఆస్పరి, జూన్ 13, ప్రభాతవార్త :** ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఈ నెల 27నుండి 30వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో సిపిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమ్మేళనానికి రాష్ట్రంలోని 26జిల్లాల నుంచి సుమారు 1000మంది యువతీ, యువకులు హాజరు కానున్నట్లు వెల్లడించారు. యువజనుల సమస్యలతో పాటు సమాజంలో జరుగుతున్న అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ సమ్మేళనం దోహద పడుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పించాలని, ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలను భర్తీ చేసి విద్య, వైద్యం ఉపాధి రంగాలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యధోరణి వీడాలన్నారు. ఈ శిక్షణ తరగతులు యువతలో దాగి ఉన్న సాంస్కృతిక కళలను వెలికి తీసి చైతన్యవంతులుగా దేశభక్తిని రగిలించేటువంటి ఇలాగే రాజ్యాంగ ప్రాధాన్యతను రాజ్యాంగ రక్షణ దిశగా యువతను మేల్కొలిపే విధంగా ఒక గొప్ప శిక్షణ తరగతులుగా ఉండబోతున్నాయని తెలిపారు. అనంతరం సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్, మండల అధ్యక్షుడు లక్ష్మన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శి రంగప్ప, ఏఐవైఎఫ్ మండల నాయకులు దస్తగిరి, ఏఐవైఎఫ్ జిలా కార్యవర్గ సభ్యులు ఈశ్వర్ తదితరులున్నారు.

## మారెమ్మ జాతరలో ఎమ్మెల్యే గంగుల



**చాగలమర్రి, జూన్13, ప్రభాతవార్త:** మండలంలోని ఒంటిగుడిసెతండాలో జరుగుతున్న మారెమ్మ జాతరలో ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొన్నారు. జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యేను గిరిజనులు తమ సాంప్రదాయ నృత్యాలతో ఘనస్వాగతం పలికారు.వారి నృత్యాలను ఎమ్మెల్యే తిలకించారు.అనంతరం ఆయన మారెమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో గిరిజన సంక్షేమ శాఖను బలోపేతంచేసి ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. ప్రతి ఒక్క కుటుంబం సంక్షేమ ఫలాలతో అభివృద్ధి చెంది ఆర్థికంగా పురోగతి సాధించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు.నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రితో కలిసి నిధులను మంజూరు చేయిస్తానని గిరిజనులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ బాబులాల్,మండల అధ్యక్షులు వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,మండల సీనియర్ నాయకులు గొడిగనూరు ఎంపిటిసి పత్తి నారాయణ,మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,ఖాదర్ బాషా, వైసపీ నాయకులు దామోదర్‌రెడ్డి,గణేష్‌రెడ్డి,మనోహర్‌రెడ్డి, వెంకటరమణ,ఎంపిటిసి శంకరీబాయి,శ్రీను నాయక్, రాముడు నాయక్,గౌలు నాయక్, నాయకులు, పాల్గొన్నారు.

## కాంట్రాక్టు లెక్చరర్‌కు న్యాయం చేస్తాం : మంత్రి గుమ్మనూరు



**ఆలూరు, జూన్ 13, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ విషయంలో న్యాయం చేస్తామని మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి గుమ్మనూరు జయరాంను జూనియర్ కాలేజ్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ వారు మర్యాద పూర్వకంగా కలిసి మంత్రికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మంత్రి జయరాం దృష్టికి తీసుకెళ్లి మాట్లాడుతూ కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ విషయంలో 5సం॥ల సర్వీసు నిబంధన తొలగింపు విషయం మంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాంట్రాక్టు లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 164మోడల్ హాస్టల్స్ వార్డెన్స్‌ను కాంట్రాక్టు విధానంలో మార్పు చేయాలి

**:- ముఖ్యమంత్రి జగన్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ**



**ఆలూరు, జూన్ 13, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 164మోడల్ హాస్టల్స్ వార్డెన్స్‌ను కాంట్రాక్టు విధానంలో మార్పు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మంగళవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్‌కు అనుబంధంగా సమగ్ర శిక్ష టైప్-4బాలికల హాస్టల్స్‌లో ఔట్‌సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న వార్డెన్స్‌ను వెంటనే కాంట్రాక్టు విధానంలోకి మార్పు చేయాలని కోరారు. మోడల్ స్కూల్‌లో ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉన్న పిఈటిలను కాంట్రాక్టులోకి మార్పు చేశారని మిగిలిన కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్, వాచ్‌మెన్, స్వీపర్లను కూడా కాంట్రాక్టులోకి మార్పు చేసేందుకు విద్యాశాఖ కమీషనర్ ప్రతిపాదనలు పంపారని అదే విభాగంలో ఉన్న బిఈడి,పిజి విద్యార్హత కలిగి ఉండి 24గంటలు విధులు నిర్వహిస్తున్న వార్డెన్స్‌ను మాత్రం కాంట్రాక్టు విధానంలోకి మార్పు చేయలేదని ఆయన లేఖలో ప్రశ్నించారు.

## నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించిన

**- ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి**



**గోనెగండ్ల జూన్ 13 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం నందు నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారు.నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు వైకాపా ఎమ్మిగనూరు ఇన్‌చార్జి ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు ఎస్.మహాలక్ష్మి, సీఈవో రామాంజినేయులు,డీసీఓ ఎన్ రామాంజినేయులు, ఐసీడీఎస్ సీఈవో వెంకటకృష్ణలు పాల్గొని నూతన కాంప్లెక్స్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘాలు అభివృద్ధి చెందాలంటే సహకార దుకాణాలు,గొడంలు అవసరం అవసరం అన్నారు.గోనెగండ్ల లో రూ.11లక్షలతో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం వల్ల సహకార సంఘం సొసైటీకి లాభాలు వస్తాయిని అన్నారు.గోనెగండ్ల సొసైటీ రూ.3కోట్లతో వ్యాపారం ప్రారంభిస్తే ప్రస్తుతం రూ.12కోట్లుతో నడుస్తుందని తెలిపారు.కావున రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి,సొసైటికి ప్రతి రైతు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆప్‌కాబ్ సీఈవో విజయ్‌కుమార్,కోడుమూరు మేనేజర్ వెంకటరమణ,సూపర్ వైజర్ విష్ణు వర్ధన్‌నాయుడు,గోనెగండ్ల సొసైటి అధ్యక్షుడు ఆర్,కాశీరెడ్డి,సీఈవో చంద్రశేఖర్, మునిస్వామి,లక్ష్మన్న,మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ మన్సూర్,సొసైటి డైరెక్టర్లు రామాంజినేయులు,మాజీ డైరెక్టర్లు గోవిందరెడ్డి,ఉల్చాల నాయుడు,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## కుందూను కొల్లగొడుతున్న ఇసుకాసురులు



- లోతట్టు గ్రామాలకు పొంచిఉన్న ప్రమాదం
- రోజు 300 ట్రాక్టర్ల ఇసుక తరలింపు
- ఒక్కోక్క ట్రాక్టరు ఇసుక విలువ రూ 1500లటా?

**నంద్యాల, జూన్ 13, ప్రభాతవార్తప్రతినిది :** మనుషులు స్వార్థము ఎక్కువ కావడముతో సహజవనరులపై కన్ను వేశారు. దీనితో కొండటు.గుట్టలు, అడవులు,చెట్లు చిరవకు అందరికి తాగు నీరు అందించే నదులను కూడా వదల కుండా అందులో ఉన్న ఇసుకను సైతము తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. ఇదమంటే మీరేవరు,మీకు ఏమిటి, అంటుబెదిరుస్తున్నారనే వాదనలు ఉన్నాయి. వివరాలోకి వెళ్లితే కుందూ నది రెండు జిల్లాకు జీవ నది ఈ నది ద్వారా తాగు నీరే కాకుండా చివరకు రైతులు ఈ నది అనుసందానముగా మోటార్లు వేసుకుని పంటలు పండించుకుంటున్నారు. అయితే వర్షాకాలంలో ఊర్లు కొట్టుకుని పోయే విదముగా పారే కుందూ వేసవి పిట్టలు తాగడానికి కూడా చుక్క నీరు దొరకదు .అయితే ఈ వేసవిలోనే ఇసుక మాపీ పెట్రేగి పోతారు. ఇందులో ఉన్న ఇసుకను తరలిస్తు లక్షలు సోమ్ముచేసుకుంటారు అందులో బాగంగ బండి అత్మకూరు మండలంలోని సంతజూటరు పీకప్ అనకట్ట వద్ద నిత్యము విచ్చలవిడిగా కుందూలోకి ఇసుకను తరలిస్తు లక్షలు ప్రోగు చేసుకుంటున్నారు.ఇందులో మనుషలే కాకుండా జెసిపిలను పెట్టి ఇసుకు త్రవ్వి ట్రాక్టర్లఓ పోసి తరలిస్తున్నారు. ముఖ్యంగా పరటూరు గ్రామానికి చెందిన ఇసుక మాఫీ చేస్తున్నారు. ఒక్కోక్క ట్రాక్టరు ఇసుకు రూ 900 వందలనుండ ఇరూ 1500విక్రయిస్తు సోమ్ము చేసుకుంటున్నారు. దీనితో కుందూ రోజుకు రోజుకు తగ్గితు వరదలు వచ్చి వర్షాకాలంలో వరద నీరు గ్రామాలోల్కాఇ చేరుతున్నాయి. వరదల నివారణము మన రాష్ట్ర ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి వెడల్పు చేస్తున్న ప్రయోజనము మాత్రము శూన్యమే అని చెప్పారు. అనునిత్యము 200,300ట్రాక్టర్ల ఇసుక కుందూ నుండి తరలిస్తున్నారు. ఈ వంతున ట్రాక్టరు ఇసుకు 1500ప్రకారము రోజులు 4.5లక్షలు మేరకు ఇసుకు అమ్మకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఈవిషయాలపై రెవున్యు సిబ్బందికి మాత్రము చీమ కుట్టినట్లు కూడా లేక పోవడము విచారకరము. సహజవనరులను త్రవ్వుకోవడము తరలించడము చట్టరీత్య నేరము అయ్యి కూడా ప్రభుత్వం మాదే యంయర్‌ఎ ఇరిగేషన్ అదికారుల ఏమి చేస్తారంటు దంద సాగిస్తునా న్నరు

**తహాశీలుదారు వివరణ :** కుందూ ఇసుకను తరలిస్తున్న విషయాన్ని మండల తమశీలుదారు దృష్టికి పోన్ ద్వారా సమాచారము ఇవ్వగా నిలిపి వేయించామని చెప్పారు. మీరు అటువెల్లిన వెంటనే తిరిగి తరలింపు ప్రరంభము అయిందని చెప్పాగా అపి చేస్తామని చెప్పడము అదికారి వంతు అయింది.

**ఈఈ వివరణ :** బండి అత్మకూరు వద్ద కుందూ ఇసుక తరలింపు విషయము ఈఈ తిరుమలేశ్వరరెడ్డి దృష్టికి తీసుకుపోగా మా సిబ్బంది బంద్ చేయించారే? అన్నారు. వారు వస్తారు చూస్తారు వెళ్లుతారు కాని వారి పని వారిదే వీరి పని వీరిదే అనే విదముగా అదికారులు అటు వెల్లితే తిరిగి ట్రాక్టరు రంగ ప్రవేషము చేస్తున్నాయి ఈవిషయము కలెక్టరు అయిన చొరవ తీసుకుని కుందూ పరిరక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శ -ఎమ్మెల్యే శిల్పా



- బాధిత కుటుంబాలకు రూ.3.50లక్షల అర్థికసాయం అందించిన ఎమ్మెల్యే శిల్పా
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటా ఎమ్మెల్యే శిల్పా
- మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సలహా

**వెలుగోడు, జూన్13, ప్రభాతవార్త :** వెలుగోడు పట్టణానికి చెందిన మైనార్టీ కుటుంబం ఇటీవల కర్నాటక రాష్ట్రంలో సుల్తాన్‌పూర్ వద్ద జరిగిన ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాల సభ్యులను మంగళవారం శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చ క్రపాణిరెడ్డి మంగళవారం పరామరి ్శంచారు. ఈసందర్భంగా అయన న్యామతుల్లా, రమీజాబి కుటుంబ సభ్యులను కలిసి వారికి మనోధైర్యాన్ని ఇస్తూ మీకు అండగా ఉంటానన్నారు. ఇంకా కర్నూలు అసుపత్రి యందు చికిత్స పొందుతున్న వారి యొక్క పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం అసుపత్రి వైద్యులతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్సలు అందించాలన్నారు. ఈ సందర్భంగా చికిత్స నిమిత్తం బాధిత కుటుంబాలకు రూ.3.50లక్షల అందించారు. బాధితు కుటుంబాల సభ్యులు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తమ పార్టీ నాయకులను సంఘటన స్థలం వద్ద పంపించి మరణించిన వారిని వెలుగోడు, బండిఅత్మకూరుకు చేర్పించడంలో సహాయం అందించిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబాలకు తన సొంత నిధులతో పాటు ప్రభుత ్వం అందిచాల్సిన వాటికి అందిచేలా చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మేజర్ గ్రామ సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎంపీపీ లాలం రమేష్, వెలుగోడు మండల, పట్టణ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి, ఇలియాస్ ఖాన్, ఎంపీటీసీలు చాంద్‌బాషా, జనాభారెడ్డి, రాంమోహన్‌రెడ్డి, ముంతల విజయభాస్కర్‌రెడ్డి, ష ఒషీర్ అలి, షాషాఖాద్రి, రైతు సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, ఖాదర్‌వలి, నాగరాజు, సుబ్బారెడ్డి, మాలిక్, తదితరులు పాల్గొన్నారు.

## నమ్మించారు.పక్కా ప్లాన్‌లో రూ 10కోట్లతో పరార్?

**వ్యాపారి చేతిలో మోసపోయిన 15 గ్రామాల వ్యాపారులు రైతులు**

**100మందికి పైగానే బాదితులు**

**కలెక్టరు గారు,యస్‌పి గారు న్యాయం చేయండి-స్పందనలో వినతి**





మోసపోయిని బాదితులు

**నంద్యాల, జూన్ 13, ప్రభాతవార్తప్రతినిధి :** నాల్గుదశబ్దాల నుండి అ కుటుంబము నమ్మకమే పెట్టుబడిగా పెట్టుకుని వ్యాపారము చేసుకుంటు జీవిస్తు అందరిని పూర్తిగా నమ్మించారు.మండలంలోని 15గ్రామాలోకి 100మందికి పైగా వ్యాపారులు, రైతులు అ వ్యాపారి మాయలో పడి ఊగుతున్న తరుణంలో పకా ్క ప్లాన్ 10 కోట్లు వసూలు చేసుకుని పరార్ అయిన సంఘటన మండల కేంద్రమైన చాగలమర్రిలో చోటు చేసుకోగా న్యాయం చేయాలని సోమవారము స్పందన కలెక్టరు వినతి పత్రము ఇచ్చారు. పూర్తిగా వివరాలోకి వెల్తితే అళ్లగడ్డ నియోజ్కా వర ్గంలోరని చాగలమర్రి వంకదర రాయుడు అతని కుమారుడు వంకదర సుబ్బారావు, 40 సంవత్సరాలు నుండి శ్రీరామట్రేడింగ్ కంపెనీ(ఎరువులు, పురుగులమందుల) దుఖాణము నడిపేవారు వంకదర సుబ్బారావు తండ్రి తర్వాత అయన కూడా ఈ వ్యాపారము కొనసాగించే వాడు అనంతరము అతనిక ఇద్దరు కుమారులు కూడా క్రిమిసంహారిక, ఎరువుల దుఖాణంనే నడిపారు.ఇలాంటి తరుణంలో ఏమి ముసలకము పుట్టిందో తెలియదు కాని వ్యాపారులతోచ అలాగే సామాన్య, మద్యతరగతి రైతులవద్ద పుట్టిన చెట అల్లా అప్పుల రూపములో వసూలు చేసుకున్నారు. ఈవంతున రూ 10కోట్లు అప్పులు చేశారనిఏ వాదన వినిపిస్తుంది. అయితే ఈ డబ్బులు అ కుటుంబము ఎలాంటి ఖర్చు చేయలేదనే వాదన ఉంది.అ 10 కోట్లు వసూలు చేసుకుని చిన్నగా ఒకరి తర్వాత మరొకరు ఇతర ప్రాంతాలకు తరలి పోయారని కలెక్టరు,జిల్లా యస్‌పి ,డిజిపిస్థానిక శాసన సభ్యునికి దృష్టికి చాగలమర్రి ప్రజలు తీసుకుని రావడము జరిగింది.అయితే వీరికి ఉన్న కొద్ది గొప్పఅస్తులను క్రిమిసంహారిక మందుల వ్యాపారులకు అప్పగించినట్లు కడా సమాచారము ఈ విసయంపై స్థానికంగా బాదితులు నిరసన వ్యక్తం చేశారు అలాగే పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోదు అయినట్లు విశ్వనీయంగా సమాచారము అయితే మరికొంత మంది సోమవారము స్పందనలోకి వెల్లి కలెక్టరుకు వినతి ప త్రము ఇచ్చారు. ప్రస్తుతము వం కదర సుబ్బారావు కుటుంబము అంతా హైదరాబాదులో ఉన్నట్లు సమాచారము.

## 30 ఏళ్ల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

**గూడూరు, జూన్ 13, ప్రభాతవార్త ః** గూడూరు నగర పంచాయతీలోని 19వ వార్డులో గత 30 ఏళ్లుగా విద్యుత్ తీగలతో ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసుల సమస్యపై స్పందించిన కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ స్వంత ఖర్చులతో దాదాపు 22 లక్షల రూపాయలతో కాలని వాసులకు ఇబ్బందులు కల్గిస్తున్న విద్యుత్ లైన్ మార్చేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులకు పూనుకున్నారు. కోరిన వెంటనే స్పందించి ప్రజల ఇబ్బందులను గుర్తించి సమస్యను పరిష్కరించారు. దీంతో కాలని కౌన్సిలర్ ఖలీల్‌తో పాటు కాలనీ ప్రజలు అంతా కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్‌ను మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తాను ముందుంటానన్నారు. కోడుమూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్స్ అస్లాం,లక్ష్మన్న, గూ



## వార్త వార్సికోత్సవ సంచికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**గూడూరు, జూన్ 13, ప్రభాతవార్త ః** వార్త తెలుగు జాతీయ దినపత్రిక 27వ వార్సికోత్సవ సంచికను మంగళవారం గూడూరులో కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. వార్త దినపత్రిక ఆవిర్భావమే ఒక సంచలనమన్నారు. ప్రజల మనోభావాలు ప్రస్ఫుటించేలా విభిన్నమైన రీతిల్లో వార్తలు ప్రచరించి పాఠకుల జీవితాలలో ఒక భాగంగా వెలుగొంతుతూ వస్తోందన్నారు. ప్రాంతాలు,రాజకీయాలు,వర్గాలు,కులమతాలకు అతీతంగా పత్రికా రంగంలో తనదైన సైలిలో.. జర్నలిజానికి ఉన్న గౌరవాన్ని మరింత ఇనుమడింపచేయడంలో వార్త ప్రత్యేకతను చాటుకుంటోందన్నారు. ఈ కార్యక్రమ ంలో గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైఎస్ చైర్మన్లు అస్లాం,లక్ష్మన్న,జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి ఎల్.వెంకటేశ్వర్లు,పట్టణ కన్వీనర్ ఆబేలు,కౌన్సిలర్లు ఖలీల్,దస్తగిరి, కిశోర్, విజయుడు,కుమార్,మద్దిలేటి,కెడిసిసి అధ్యక్షుడు ఎల్లారెడ్డి,కెడిసిసి డైరెక్టర్లు పత్తిరంగడు,సత్యాలు,వైకాపా నాయకులు ప్రవీణ్,ముసీద్,మహేశ్వరరెడ్డి,నరసింహారెడ్డి, కోఆప్సన్ మెంబర్ మదార్,దౌలా తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి - జిల్లా కలెక్టర్



**కర్నూలు, జూన్ 13, ప్రభాతవార్త :** జిల్లాలో పర్యాటక ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చి దిద్దేలా చర్యలు చేపట్టాలని టూరిజం అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారుమంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ టూరిజమ్ కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా పాఠశాల, కళాశాల విద్యార్థులను ఆకర్షించే విధంగా నగరవనం, ఓర్వకల్లు రాక్ గార్డెన్స్ తదితర పర్యాటక ప్రాంతాల్లో హైకింగ్, సైక్లింగ్, రాక్ క్లైమ్బింగ్, ర్యాప్లింగ్ వంటి ఫిజికల్ యాక్టివిటీస్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అజంతా ఎల్లోరా గుహల వద్ద పర్యాటకులను ఆకర్షిస్తున్న విధంగా కేతవరం రాక్ పెయింటింగ్స్ వద్ద కూడా చేయాలని, ఆ మేరకు స్టడి చేయాలని కలెక్టర్ జిల్లా టూరిజం అధికారిని ఆదేశించారు.. అదే విధంగా ఎర్రగుడి గ్రామం, తుగ్గలి మండలం వద్ద ఉన్న అశోక రాక్ ఎడిక్ట్ గార్డెన్ కూడా పర్యాటకపరంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.రాయలసీమ ప్రాముఖ్యతను ప్రతిబింబించే విధంగా గ్రామీణ టూరిజం కూడా అభివృద్ధి చేయాలన్నారు.అదే విధంగా పైన చెప్పిన ప్రాంతాలన్నీ ఫోటోగ్రఫీకి అణువుగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఫెస్టివల్స్ కండక్ట్ చేయాలని, పర్యాటక ప్రాంతాల్లో సన్ డౌనర్ పార్టీ, క్యాంపింగ్ ఫైర్ లాంటివి కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పల్నాడులో ఏ విధంగా రాక్ క్లైమ్బింగ్ ఏర్పాటు చేశారో అదేవిధంగా రాక్ గార్డెన్స్లో కూడా ఏర్పాటు చేయాలన్నారు. నగరవనం గార్గేయపురం చెరువులో నీరు కాలుష్యం లేకుండా నాన్ మోటరైజ్డ్ బోటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలో, కళాశాలలో యువ టూరిజం క్లబ్స్ ఏర్పాటు చేయాలని ,అదేవిధంగా క్లబ్ ల ద్వారా ఇన్స్టాగ్రామ్ పేజీ ఓపెన్ చేసి పర్యాటక ప్రాంతాలను ప్రమోట్ చేయాలన్నారు. ఆదోని డెవలప్మెంట్ ఏరియా లో భాగంగా ఆదోని ఏరియాలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టూరిజం రీజినల్ డైరెక్టర్ రామచంద్ర, జిల్లా టూరిజం అధికారి విజయ, కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓబులయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి శివ శంకర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి, ఆర్కియాలాజికల్ ఎ డి రజిత , కెవిఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఇంద్ర శాంతి తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్ బీమా..జీవితానికి ధీమా

**-ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి**



మంత్రాలయం, జూన్ 13, ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్ఆర్ బీమా పథకం జీవితానికి ధీమా లాంటిదని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన షేక్ గౌస్ మోదీన్ అనేవ్యక్తి గతనెల 28వ తారీఖున అనారోగ్యంతో బాధపడుతూ రాయచూరులో మృతి చెందాడు.మృతి చెందిన వ్యక్తి వైఎస్ఆర్ బీమా పథకంలో సభ్యుడైనందున ప్రభుత్వం రూ.లక్ష నగదు మంజూరు చేసింది.ప్రభుత్వం మంజూరు చేసిన నగదును మృతి చెందిన వ్యక్తి భార్య అయిన ఖాజాభానుకు ఎంఎల్ఏ అందజేశారు.

## మెడికల్ కాలేజి పనులు వేగం పెంచండి : యంయల్ఏ శిల్పా



**నంద్యాల, జూన్ 13, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మిస్తున్న మెడికల్ కాలేజి పనులోవేగము పెంచాలని యంయల్ఏ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి చెప్పారు.ప్రభుత్వం నూనెపల్లె పరిశోదన కేంద్రములో మెడికల్ కాలేజి నిర్మాణము చేస్తున్న విషయం విదితమే అయితే ఈ ఏడాదే ఇక్కడ 150 మంది మెడికో విద్యార్థులు చేరి విద్యను అభ్యసించాలని అదేశాలు ఉన్నాయి.దీనితో యంయల్ఏ అక్కడి పనులను అనునిత్యము ఉదయం,సాయంత్రము ఎప్పుడు పడితే అప్పుడు తనికీ చేస్తున్నారు అందులో బాగంగా మంగళవారము ఉదయమే కాలేజి నిర్మాణము వద్దకు వెల్లి పనుల్లో వేగము పెంచాలని అదేశాలు జారీ చేశారు.

## యువతిపై ప్రేమోన్మాది దాడి



**నంద్యాల క్రైం, జూన్ 13, ప్రభాతవార్తః** తనను ప్రేమించలేదని ఓ యువతిపై ప్రేమోన్మాది పదునైన ఆయుధంతో తలపై దాడి చేసి గాయపరిచిన సంఘటన నంద్యాల పట్టణంలో చోటుచేసుకుంది బాధితురాలి తల్లి లక్ష్మి తెలిపిన వివరాల మేరకు లక్ష్మి వెంకటరావుల దంపతుల కుమార్తె తిరుమల ఎస్‌బిఐ కాలనీలోని ఓ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది.పట్టణంలోని టెక్కె సుంకులమ్మ వీధిలో నివాసం ఉంటున్న శ్రీకాంత్ అనే యువకుడు తనను ప్రేమించాలని రోజు తిరుమల వెంటపడి వేధించేవాడు. ఈక్రమంలో కళాశాల పూర్తిచేసుకొని ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్న యువతిని శ్రీకాంత్ అడ్డగించి తనను ప్రేమించాలని లేదంటే చంపుతానని బెదిరించాడు. యువతీ అందుకు అంగీకరించకపోవడంతో పదునైన ఆయుధంతో యువతి తలపై దాడిచేశాడు. కళాశాల నుంచి స్థానిక ఎన్‌జిఓ కాలనీ నుండి యువతీ ఇంటి వరకు కాళ్ళతో చేతులతో తన్నుకుంటూ వెళ్లాడు. ఇది గమనించిన స్థానికులు యువతీపై జరుగుతున్న దాడిని చూసి కొంతమంది అడ్డు కోవడంతో నిందితుడు పరార్ అయ్యాడు. తలకు బలమైన గాయాలతో చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈసంఘటనపై నంద్యాల టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పదవతరగతి సప్లమెంటరీ ప్రశ్నాపత్రాల దిద్దుడు కార్యక్రమం ప్రారంభం



**నంద్యాల విద్య, జూన్ 13, ప్రభాతవార్తః** ఈనెలలో జరిగిన పదవతరగతి అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షల ప్రశ్నపత్రాల దిద్దుడు కార్యక్రమం నంద్యాల జిల్లాలోని శ్రీచైతన్య కళాశాల్లో ప్రారంభించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి మర్రెడ్డి అనురాధ తెలిపారు. జిల్లాకు 18,449 పేపర్లు వచ్చాయన్నారు. వ్యాల్యుయేషన్ ప్రక్రియకు 62 మంది చీఫ్ ఎగ్జామీనర్లు, 158 మంది అసిస్టెంటు ఎగ్జామీనర్లు, 62 మంది స్పెషల్ అసిస్టెంట్లు హాజరయ్యారు. ప్రశ్నపత్రాలు దిద్దుడు కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావ్వు ఇవ్వకుండా పకడ్బందిగా ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. నంద్యాల జిల్లాలో పాఠశాలలు ప్రారంభించిన రోజున జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణి చేశామని మంగళవారం 1405 పాఠశాలలకు 1,62,276 జగనన్న కిట్లు సరఫరా చేశామని అందులో 85,111 కిట్లు విద్యార్థులకు పంపిణి చేశామన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన విద్యార్థులందరికి జగనన్న విద్యాకానుక కింద దుస్తులు, బ్యాగులు, షూస్, టై, బెల్టు, పుస్తకాలు, నోటు పుస్తకాలతో సహా అన్ని కూడ విద్యార్థులకు సరఫరా చేస్తున్నట్లు వాటిని వెంటనే ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నమోదుచేయాలని అదేశించారు. జగనన్న విద్యాకానుక కిట్లల్లో ఎలాంటి అవకతవకలు జరిగినా సంబంధిత హెచ్‌ఎంలదే బాధ్యత అని హెచ్చరించారు.

## జగనన్న విద్యా కానుక అంజేసిన పాణ్యం ఎమ్మెల్యే



**కల్లూరు, జూన్ 13, ప్రభాతవార్తః** కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై, జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అందజేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా ఏ ప్రభుత్వం అందజేయని విద్యార్థులకు ఈరోజు మూడు జతల బట్టలు, షూ, మారియు సాక్సులు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం అంజేసింది. అలాగే విద్యను ఉచితంగా అందించి అందరు ప్రయోజకులు కావాలని ఈ ప్రభుత్వం అందజేసింది.విద్యను ఉచితంగా అందించి అందరు ప్రయోజకులు కావాలని ఈప్రభుత్వం కోరుకుంటుందని పాణ్యం ఎమె ్మల్యే తెలిపారు. తెలుగుదేశం మ్యానిఫెస్టో కేవలం కల్పితం మాత్రమే అని ఆయన తెలిపారు. వైసీపీ నాలుగు సంవత ్సరాల పరిపాలనలో 90 శాతం అన్ని ప్రయోజనాలు ప్రజలకు అదిందని గర్వంగా చెబుతున్నామన్నారు. మహానాడులో మినీ మ్యానిఫెస్టో కేవలం ప్రజలను తమవైపు తిప్పుకోవాలనే ఉద్దేశ్యంతోనని చంద్రబాబుది అపద్దపు మ్యానిఫెస్టో అన్నారు. ఇది కేవలం అధికారం కోసమే మేనిఫెస్టో అన్నారు. రానున్నది మళ్లి వైసీపీ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సాపూరు వీరయ్య, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి విడుతూరు శ్రీనివాసులు యాదవ్, విద్యాకమిటీ చైర్మన్, సభ ్యలు పాఠశాల సిబ్బంది, ఎంఇఓ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.